862) శంకరాభరణం

ప॥ ఎంతనేరుపరి యీలేమ । దొంతిపెట్టె సంతోసముల ॥

చ॥ వెలది సెలవులను వెన్నెలగాసీ । చెలులు నీసుద్దులు చెప్పగను ।
తలపోతలనే దండలు గుచ్చీ । నెలకొని యెదుటను నీవుండగను ॥

చ॥ వనిత చెక్కులను వానలు గురిసీ । తనియని విరహపు తమకమున ।
కనుచూపులనే కలువలు చల్లీ । నినుపుల వలపుల నీరాకలకు ॥

చ॥ తెఱవ పెదవులను తేనెలు చిందీ । మఱి నీవాడిన మాటలను ।
నెఱి శ్రీవేంకటనిలయ కూడితివి । జఱసీ నీతో జాణతనముల ॥